# దీపావళి

సి.హెచ్.టి.ఎస్.బ్రహ్మానందరావు

వాతావరణం చల్లగా వుంది. ఈక్షణమో, మరోక్షణమో వర్షంపడేట్లుగా సూచనలు కనపడుతున్నాయి. మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. బ్యాంక్‌లో నుండి బయటకి వస్తున్న ప్రదీప్‌ని చూసి

"ఇది విన్నారా ప్రదీప్‌గారు!" అన్నాడు రాజారావు.

"ఏ విషయమైవెూ చెప్పకుండా ఏది విన్నానని చెప్పేది!" అన్నాడు నవ్వుతూ.

"ఆకాశం నుండి మేఘం కిందికి దిగి నదిలో నీళ్ళు తాగిందిట!" అన్నాడు.

"ఏమిటి నిజమా!" అన్నాడు సంభ్రమంగా.

"అవునండి! ఇపుడే టి.వి ఛానల్‌లో చూసి వస్తున్నాను. భద్రాచలం దగ్గర జరిగితే ఒకతను తన మొబైల్‌లో ఆ దృశ్యం బంధించాడట. మొత్తానికి ప్రపంచ అద్భుతాలలో ఒకటయింది. ఏదయినా ఇలాంటి ఘటన జరగటం కలియుగాంతానికే" అన్నాడు.

"సరిగ్గా చెప్పారు! ఖచ్చితంగా బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రకారమే జరుగుతోంది. కాకపోతే మేఘం ఏమిటి? నీళ్ళు తాగటమేమిటి? దీనికి హేతువాదులు ఏం సమాధానం చెబుతారో చూడాలి"

"వాళ్ళేం చెబుతారు! ఏ సైన్స్‌వల్లో జరిగుంటుందని. లేకపోతే ఆకాశం నేలని తాకటమేంటని తేల్చిపారేస్తారు. లేదా ఏదో జరిగితే ఆ వ్యక్తి అలా భ్రమపడి ఇదేదో వింత అనుకుని వుండవచ్చు" అంటారు.

"ఏది ఏమైనా కాలంలోను, మనుషుల ప్రవర్తనలోను ఎన్నో మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు మనిషిలో దయాగుణం, నిస్వార్థం వుండేవి. ఇప్పటి మనుషులలో మంచితనం, మానవత్వం నిండాయి. ఎంతసేపు నిలబడ టం మానేసి ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకోబోయేవరకు పరుగులు పెడుతున్నాడు. డబ్బే జీవితం అనుకుంటున్నాడు. డబ్బు వుంటే అన్నిటిని కొనవచ్చనే భ్రమలో బ్రతుకుతున్నాడు. అందుకోసమే బ్రతుకుతున్నాడు తరతరాలకి సరిపడా సంపాయిస్తున్నా తృప్తిమాత్రం వుండటం లేదు. తమ పిల్లలకి, వాళ్ళ పిల్లలకి నోట్లు సంపాయించిపెడుతున్నానని అనుకుంటున్నాడు కాని తన ఇంటి నుండి సోమరులని తయారుచేస్తున్నాని, ఆలోచించలేకపోతున్నాడు"

"అందువలనే కదా! ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. ప్రేమానురాగాలు అంతరించాయి. మనుషులలో వచ్చిన ఈ డబ్బు జబ్బు వలన ఎన్నిటిని దూరం చేసుకుంటున్నారో తెలియదు. ఉదయం నుండి రాత్రిదాకా డబ్బు యావపట్టుకున్నమనిషికి తమ పిల్లలు ఎలా తయారవుతున్నారో తెలుసుకోవటం లేదు. పిల్లలలో క్రమశిక్షణలోపించింది. హైస్కూలు నుండి కాలేజికి రాగానే బళ్ళు కొనివ్వడం, సెల్‌ఫోన్ సంస్కృతి నేర్పటం, పిల్లల గురించి పట్టించు కోకపోవడం, అసలు వాళ్ళు వెళ్ళే దారేదోకూడా తెలుసుకోలేనంత బిజీగా జీవితాన్ని గడుపుతున్నారు. ఏపూట పిల్లలతోకలిసి భోజనం చేయరు. పిల్లలతో ప్రేమానురాగాల్ని పంచుకోలేరు. అందువల్లనే వృద్ధాశ్ర మాలు కూడా గల్లీ గల్లీకి వున్నాయి. ఇంకా వస్తున్నాయి"

"అందుకే ఉమ్మడి కుటుంబాలలో వుండే సరదాలు, ముచ్చట్లు ఇద్దరున్న ఇంటిలో ఎలా వుంటాయి. అందులో ఇద్దరు ఉద్యోగస్తులే అయితే ఇంటికి 'తాళం కప్ప' వేలాడుతూ వుంటుంది. దొంగతనాలు కూడా తేలికగా జరిగేది ఇందుకే! అపార్ట్‌మెంట్‌లలాంటి విష సంస్కృతి వచ్చాక మరీ పెరిగిపోయాయి. పక్క ప్లాట్‌లో జరిగేది ఇవతల ప్లాట్‌కి తెలియదు. ఇక్కడ జరిగేది అక్కడ తెలియదు. అంతా కలికాలం. చినుకులు కూడా మొదలయ్యాయి. వర్షం పెద్దదవకముందే

ఇంటికి చేరడం మంచిది'' అన్నాడు ప్రదీప్.

''ఈరోజు మీరు 'బైక్' తేలేదనుకుంటా. రండి డ్రాప్ చేస్తాను'' అన్నాడు.

''చిన్న రిపేర్ వస్తే మెకానిక్ షాపులో ఇచ్చాను. వస్తూ మెకానిక్ షాపులో ఇచ్చాను. ఇక్కడికి దగ్గరే మీరు పదండి. నేను షాపుకి వెళ్ళి వస్తాను'' అన్నాడు.

రాజారావు బైక్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

ప్రదీప్ ఏదో ఆలోచిస్తూ ముందుకు అడుగులు వేస్తున్నాడు.

❖ ❖ ❖

కాలింగ్‌బెల్ మోతకి తలుపుతీసింది వాసంతి.

''ఏమిటండి అలా తడిసిపోయారు. అయినా ఇంతా లస్యం అయిందేం. ఏం రాచకార్యాలు వెలగబెడు తున్నారు'' అంది నవ్వుతూ.

''రాచకార్యాలు వెలగబెట్టడానికి నేనేమన్నా మహా రాజునా! మంత్రినా. ఆఫ్ట్రాల్ ఓ చిరుద్యోగిని. అయినా వానవస్తే తడవకుండా వుండటానికి నేనేమన్నా మాంత్రి కుడినా!'' అన్నాడు.

''ఏమో! ఎవరు చెప్పగలరు. ఏదైనా చెయ్యగల సమ ర్థులు మీరు. మంత్రయినా, మాంత్రికుడయినా ఆశ్చర్య పడాల్సింది ఏమీలేదు'' అంది లోపలికి వెళుతూ.

''నువ్వలా అడుగులో అడుగువేస్తూ నడుస్తుంటే ఎలా వున్నావో తెలుసా!''

''ఎలా వున్నాను!'' అంది.

''శాపవశాత్తు దేవలోకం నుండి భువికి దిగిన అప్స రసలా వున్నావు'' అన్నాడు.

''పాతికేళ్ళుగా మీరు అంటూనే వున్నారు. నేను వింటూనే వున్నాను. అయినా ఈ వయసులో కూడా ఇంకా ఏమిటండి ఈ సరసాలు. సిగ్గులేకపోతే సరి!'' అంది చిరుకోపంగా.

5 మామిడి పులిహోర మనకీ తెలుసనుకోండి. మామిడాకు తోర ణాలు, మామిడి చిగురు కుంకం మనకీ తెలుసు. మామిడి తాండ్ర మన గోదావరి ప్రాంత పేటెంటు.

కొన్ని సంగతులు కొంచెం గూఢంగా వుంటేనే సరదా. కోయిల మావిచిగుళ్ళు తినదు. హంసలు ఎక్కడా లేవు. చకోరాలు, అవి వెన్నెల తినడాలు హుళక్కి. వీటినే కవి సమయాలంటారు. ఒక అందమైన ఊహ. కొన్ని సత్యాలు చిత్రంగా వుం టాయి. గండశిలలో కప్పపిల్ల కనిపిస్తే నివ్వెరపోతాం.

తొలకరించాక మామిడిపళ్ళు తినకూడదం టారు. మామిడి టెంకలో వేలు కణుపంత పురుగు కనిపిస్తుంది. తోలు దాటి, గుజ్జు దాటి పెంకులాంటి టెంకగోడ దాటి లోపలికి ఎలా వెళ్ళింది? ఇదొక ఆశ్చర్యం!

వృక్షశాస్త్రం చదివిన వారిని అడగండి లేదా హేతు వాదుల్ని కదిలించండి చెబుతారు. మామిడి లేత పిందెగా వున్న తరుణంలోనే ఆ పురుగు తన అండాన్ని తేలుకొండిలాంటి తన తోకతో లోపలికి ప్రవేశపెడుతుంది.

అది కాయతోపాటు ముదురుతుంది. టెంకలో వుండే జీడి పదార్థాన్ని తింటూ అది బలిసి బట్టకడు తుంది. బాగా ముదిరిన మామిడిటెంకలో నల్లటి సేంద్రియ పదార్థం కనిపిస్తుంది. గమనించండి. రాతిలో కూడా అంతే.

అతి సన్నని రంధ్రంలోంచి నురుగులా వుండే కప్పగుడ్లలోంచి ఓ నలుసు లోపలికి వెళుతుంది. ఆ రాతిలో పైకి కనిపించని చిన్న డొల్ల వుంటుంది. అందులో కప్ప నిశ్శబ్దంగా పెరుగుతుంది.

మామిడి శుభ ప్రదమైన వృక్ష విశేషం. మామిడి వంశాభివృద్ధికి చిహ్నం. ఇంతకంటె మానవ సంబం ధాలకి ముడిపెట్టాల్సిందే ముంటుంది.

త్రేతాయుగంలో మహారణ్యంలో ఆశ్రమజీవితం గుడుపుతున్న అగస్త్యమహర్షి మామిడి పండు తిని టెంకను అవతల పడేశాడట. అక్కడేవున్న జటా యువు మహర్షి తినేసిన టెంకను ప్రసాదంగా స్వీక రించింది. అది ముక్కున కరుచుకుని వెళ్ళి వెళ్ళి కృష్ణాతీరంలో జారవిడి చిందిట. అది మొక్కయి, మానై, పూసి కాసింది.

మహర్షి మహిమతో ధన్యమైన ఆ టెంకతో మొలిచిన చెట్టు తేనెకంటే తీపైనమధుర ఫలాలను ఇవ్వసాగింది. ఒక చెట్టు వేయింటికి మూలమైంది. ఆ ప్రాంతమే నేటి నూజివీడు.

అందుకే అక్కడి చిన్న రసాలు, పెద్ద రసాలు ప్రపంచాన్నే నోరూరిస్తు న్నాయి. ఆ అగస్త్యుడు మనల్ని రక్షించుగాక! ■

## మౌనగీతి!

ఎందుకు రాస్తున్నావు నేస్తం
ఏ ప్రజల్ని మార్చడానికి
ఏ కోణాన్ని సృజించడానికి?
మన వివాహబంధాన్ని
తణఖాపెట్టి
ఆ సాహితీ లోకంలో
ఏం బావుకుందామని
రాస్తున్నావు నేస్తం?
గుండెల్ని కెలికేసే
సమోసాలు ఎక్కడ దొరుకుతున్నాయి
బుగ్గలమీద కన్నీరొలికించే
సహజత్వం ఎలా సాధ్యం?
ప్రకృతిని ప్రపంచాన్నీ
చూసేసినంత అనుభవం
నీకెక్కడిది?
ఆత్మీయతా అనుబంధాల్ని
ఎలాఆవిష్కరిస్తున్నావు?
సమస్యా పరిష్కారాల్ని
ఎలా సూచిస్తున్నావు?
పదకోశ ప్రయోగాల్ని
భావనాసముద్రపు ఉద్వేగాల్ని
రసమయ రంగులమయం
ఎలా చేయగల్గుతున్నావు?
అఖిలాంధ్ర ప్రజానీకపు
సున్నిత గుండెల్లో
సాహితీ పిపాస నింపిన నువ్వు
కాయితాల అంచుల్లోనే
ఎందుకుండిపోయావు?
నా గుండెల్లోకి
ఎందుకు తొంగి చూడవు??

**జి.వి.ఎస్.ప్రియంవద**

''అంటే ఏమిటోయ్ నీ ఉద్దేశం. 50లో పడినంత మాత్రాన వయసయిపోయినట్లేనా! అసలు నీకో విషయం తెలుసా! జీవితంలో అసలైన శృంగారం ఇక్కడి నుండే మొదలవుతుంది'' అన్నాడు.

''చాల్లెండి! ఎవరన్నా వింటే నవ్విపోతారు. కాస్త గుర్రాన్ని కట్టేయండి. కాఫీతెస్తాను'' అని కిచెన్‌లోకి వెళ్ళింది.

''అబ్బ! ఇలాంటి సమయంలో కాఫీ ఎందుకోయ్! నీ అధరామృతం వుండగా''

''ఇంక ఆపండి మహానుభావా! ఇది పడకగదికాదు వంటగది. ఈ గదిలో ఇలాంటివి నిషిద్ధం''

''అసలు వంటగదిలోనే సరసాలు బాగుంటాయి'' అంటూ కౌగలించుకోబోయాడు.

రెండడుగులు వెనక్కి వేసి ''ఆపండి మహానుభావా! ముందు ఫ్రెష్‌గా స్నానం చేసిరండి! భోంచేద్దాం నాకు బాగా ఆకలిగా వుంది'' అంది.

ప్రదీప్ నవ్వుకుంటూ స్నానాలగదికెళ్ళాడు.

భోజనాలయ్యాక.

''ఏమండి! దీపావళి పండుగవస్తోంది''

''వస్తే ఏమిటి! అయినా పండుగలు వస్తుంటాయి. పోతుంటాయి. దాని గురించి ఇప్పటినుండే ఆలోచన దేనికి!'' అన్నాడు.

''పండగలప్పుడే గదండి ఏ సరదాలైనా, సంతోషాలైనా. రొటీన్ జీవితంలో కాస్త ఈ పండుగరోజుల్లోనే మనసు ప్రశాంతంగా వుంటుంది. పిల్లలు, మనవళ్ళు, మనవరాళ్ళతో సరదాగా గడపడానికి వీలుకుదురుతుంది'' అంది.

''నువ్వు చెప్పింది నిజమే వసు. కాని కాలం వెనకటిలా లేదు. ఎన్నో మార్పులు వచ్చాయి. దానికనుగుణంగానే మనుషుల మనస్తత్వంలో కూడా మార్పు వచ్చింది. మన పెద్దవాళ్ళు అంటుండే వారు అద్దాలానాడు బిడ్డలు కాని గడ్డాలొచ్చాకనా అని. అదేదో వాళ్ళ చాదస్తమని కొట్టిపారేసాం. ఏదైనా తనదాకా వస్తేకాని తెలియదు అంటారు.

మనం పాతికేళ్ళనాడు పుట్టిన ఊరుని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను వదిలి వచ్చేసాం. ఉద్యోగనిమిత్తమే అనుకో! కాని తల్లిదండ్రులను చూడటానికి ఈ పాతికేళ్ళలో వెళ్ళింది వేళ్ళమీద లెఖ్ఖపెట్టవచ్చు. మనం మన పెద్దవాళ్ళను ఎలా చూశామో మన మనసులకు తెలుసు. కాని వాళ్ళు ఏనాడు నిన్నుకాని, నన్నుకాని ఒక్కమాటన లేదు. పైగా మా అమ్మ మనల్నే వెనకేసుకు వచ్చింది. ఏదో పిల్లలు, వాళ్ళకి ఎన్నో పనులుంటాయి. అందువలన

# వృద్ధాశ్రమాలు బంద్

అవసరం చుట్టూరా తిరుగుతూ
ఆర్థికంగా ఎదగాలని ఆశిస్తూ
విలువల వలువల్ని వదిలేసిన వాడికి అమ్మ ఒక లెక్కా
క్వాలిఫికేషన్ రెక్కలు తొడుక్కొని
ఏడేడు సముద్రాలు దాటి
డల్లాస్‌లోనో, చికాగోలోనో, న్యూజెర్సీలోనో
డాలర్ల బుల్డోజర్ల క్రింద ఆటాడే వాడికి
అమ్మ నులివెచ్చని ముద్దులు
చందమామ రావే అంటూ తినిపించిన గోరుముద్దలు
నాన్న అభిమానపు ముద్రలు ఎలా గుర్తుకొస్తాయి
సుఖాలకైపులో, అందుకునే డాలర్ల ముఖాల మత్తులో
మునిగితేలే వాడికి
అమ్మతనం ఏ గుండె అడుగునో సమాధి చేయబడ
టం సహజం
మదర్స్ డేలు ఫాదర్స్ డేలు వాడి దృష్టిలో
ఏడాదికోమారు వచ్చే తద్దినాలు
మొక్కుబడిగా పలకరించి
అలవాటుగా చేయిచ్చి
చేతిలో ఓ గిఫ్టుంచి వదలడమే కదా! లేదా
వాళ్ళ త్యాగాలను పొగిడి
ఘనంగా సత్కరించి
ఆహా, ఓహో అంటూ పొగిడి
వదిలేయడమేగదా అంటే ఎలా?
వాళ్ళు మనకోసం చేసిన త్యాగాలన తలచుకోవాలి
మన ప్రగతికై వాళ్ళు పడిన కష్టాలను ఆవాహన
చేసుకోవాలి
వాళ్ళ బాధ్యతలను మన భుజాన వేసుకోవాలి
సూర్యోదయం ముందు
సూర్యాస్తమయం తరువాత
దైనందిన జీవన ఆరంభోపసంహారాలకు ముందు
ఒక్క పలకరింపు... అదే వాళ్ళకు పులకరింపు
ముడతలుపడిన వాళ్ళ మొహంలో
నా పిల్లలుంటే నాకేంటి అనే ధీమారావాలి
మనమే వాళ్ళకు జీవిత బీమా కావాలి
బాల్యంలాంటి వృద్ధాప్యం వాళ్ళ మొహాల్లో
ప్రతినిత్యం చిరునవ్వులు పూయించాలి మనం
బాల్యంలో వాళ్ళు మనకు చేసిన సేవలు
పునరావృతం కావాలి
ప్రతిరోజూ మదర్స్‌డే, ఫాదర్స్ డే కావాలి
అప్పుడు వృద్ధాశ్రమాలు బంద్

**బచ్చు రాంబాబు**

రాలేకపోయి వుంటారని. నిజానికి అంత బిజీ పనులు మనకి లేవు. కేవలం అశ్రద్ధ.

అదే నువ్వు నీ పుట్టింటికి ఎన్నిసార్లు వెళ్ళేవో గుర్తుకు తెచ్చుకో! నీకు నీ వాళ్ళు కావాలి కాని నావాళ్ళు అక్ఖర లేదు. దాని గురించి నిన్ను ఏనాడు ఒకమాట కూడా అనలేదు. కాని ఇపుడు నీ పిల్లలు నిన్ను చూడటానికి రావటంలేదని బాధపడటం ఎంతవరకు సబబు? అందులో వాళ్ళేమన్నా దరిదాపుల్లో వున్నారా! రాష్ట్రంకాని రాష్ట్రంలో, దేశం కాని దేశంలో వున్నారు'' అన్నాడు.

''అలా వున్నంత మాత్రాన రక్తసంబంధం తెగి పోతుందా!'' అంది.

''అలా ఎందుకంటాను. జీవితంలో వడిదుడుకులు సహజం. నువ్వు ఆనాడు గొప్పలకుపోయావు. నాకొడుకు అమెరికాలో వుండాలి, నా కూతురుకి మంచి డబ్బున్న వాడు మొగుడుగా రావాలి అని కోరుకున్నావు. భగవం తుడు నీ మొర ఆలోచించి, నీ కోరిక తీర్చాడు''

''అది నా కోరికే కాని మీది కాదంటారా! అంతగా దగ్గరి సంబంధమే చేయాలని అనుకుంటే అపుడే చెప్పి వుండొచ్చుగా! ఇపుడు విచారించి ఏంలాభం. చేతులు కాలాయని ఆకులు పట్టుకునే బదులు. అసలు చేతులు ఎందుకు కాలాయని విచారించారా!''

''నేనే ఎంత చెప్పినా నువ్వు వినలేదు. నీ మొండిపట్టు చూసి ఔననక తప్పలేదు'' జరిగిందేదో జరిగిపోయింది. వాళ్ళని మనం చూడలేకపోయినా వారి క్షేమమే మనకు

కావాలిసింది. ఎక్కడ వున్నా వాళ్ళు మనల్ని ప్రేమిస్తారు. మనుషులు దగ్గరగా వున్నప్పుడుకంటే దూరంగా వుంటేనే విలువలు తెలుస్తాయి'' అన్నాడు.

''ఆ విషయం మనకు తెలుసు. కాని మనకున్న పెద్ద పండుగలలో దీపావళి కూడా ఒకటి. దసరాకి ఎలాగో సెలవు దొరకటం కష్టమని అబ్బాయి, అమ్మాయి ఇద్దరు చెప్పారు. కనీసం దీపావళికైనా సెలవు పెట్టి రమ్మందాం. వాళ్ళు వచ్చి సంవత్సరంపైగా అయింది. వాళ్ళ రాకపోకలు

## సామాజిక సాహిత్యం

భాష ఏదైతేనేం
భావం కాదా ముఖ్యం
భాష సమాజాన్ని తడుతూంది
భావం హృదయాన్ని విప్పుతూంది
స్పందించే ఎద ఉంటే
పదాలకేం కొదువ?
పేలవంగా సాగిపోయేకలం
బలవంతంగా రాసేది కాదు కవిత్వం
పలువురి భావాలు తెలుసుకో
నలుగురితో కలిసిపో
అహం వదిలి చేతికందిన
సాహిత్యం చదువు చదువు
ఆలోచనం కన్నా ఆలోకనం మిన్న
పసలేని సమావేశాలు
మైకాసుర ఆవేశభాష్యాలు
నిన్ను నీవు తర్కించుకో
నీ సత్తా ఏంటో చూపించుకో
గ్రంథపఠనలలో నీ
మేధో మదనమెంత
సామాజిక చైతన్యమే సాహిత్యం
నీకూ, నాకు, అతనికి, మనందరికి హితం
అదే సామాజిక సాహిత్యం

కొలనుపాక మురళీధరరావు

ఇలాగే వుంటే మనవళ్ళకి, మనవరాళ్ళకి మనమెవరో కూడా తెలియకుండా పోతుంది''

''సరిగ్గా చెప్పావు! ఈ ఆలోచన మన పిల్లల చిన్నప్పుడు గనుక నీకు, నాకు వచ్చినట్లయితే వాళ్ళకి నా తల్లిదండ్రుల గురించి తెలిసేది. తాతయ్య, అమ్మమ్మలే కాదు, తాతయ్య, బామ్మలు కూడా వున్నారని మన పిల్లలకి తెలిసుండేది''

''అది మనసులో పెట్టుకుని ఇప్పుడు దెప్పుతున్నారా! మన వలన మీ వాళ్ళు బాధపడిన మాట నిజమే! కాని ఈ విష సంస్కృతి తరతరాలు కొనసాగాలా. నేను తప్పే చేశాను. ఆ తప్పే మళ్ళీ, మళ్ళీ జరక్కూడదు'' అంది.

''సరే! రాత్రికి ఫోన్ చేసినపుడు అబ్బాయికి, అమ్మాయికి రమ్మని చెపుదాం'' అన్నాడు.

భోజనాలు కానిచ్చి టి.విలో వినోద కార్యక్రమం వస్తే చూస్తున్నారు.

పదిగంటలు దాటేక సెల్‌ఫోన్ రింగయింది.

''అదిగో అబ్బాయో, అమ్మాయో చేసినట్లున్నారు. నువ్వు మాట్లాడు వసూ!'' అన్నాడు టి.వి సౌండ్ తగ్గించి.

వాసంతి సెల్‌ఫోన్ బటన్ ప్రెస్ చేసి ''హలో!'' అంది.

''హలో! నేను రమ్యని మాట్లాడుతున్నాను!'' అంది.

''ఎలా వున్నావు రమ్యా! బాగున్నావా! అల్లుడుగారు, పిల్లలు కులాసాగా వున్నారా'' అంది.

''అందరం బాగానే వున్నాం మమ్మీ! నువ్వు, డాడీ ఎలా వున్నారు'' అంది.

''బాగానే వున్నాం. దీపావళి పండగ వస్తుంది కదా! నువ్వు, అల్లుడుగారు, పిల్లలు ఎప్పుడొస్తున్నారు. పది రోజులుసెలవుపెట్టి బయలుదేరి రండి!'' అంది.

''అమ్మో! పదిరోజులా! సెలవు దొరకడం కష్టం మమ్మీ. ఇద్దరికి ఆఫీసులో 'పని' ఎక్కువగా వుంది. అయినా ఇంకా పండగలంటూ ఆర్భాటాలెందుకు. వచ్చే జీతాలు పెరుగుతున్న ధరలతోఇంటి ఖర్చులకే చాలటం లేదు. అందరం బయలుదేరి రావాలంటే రానుపోను ఛార్జీలు, పై ఖర్చులు తడిసి మోపెడవుతాయి. నలుగురం అక్కడికి వచ్చి పదిరోజులుండాలంటే మీకెంత ఖర్చవుతుందో ఒకసారి ఆలోచించు మమ్మీ. మధ్యతరగతి జీవితాలకు పండగ ఖర్చంటే దండగ ఖర్చేగదా!'' అంది.

''అలాగంటే ఎలా రమ్యా! ధరలు పెరుగుతున్నాయని, సరదాలు, సంతోషాలు, ఆప్యాయతలు, అభిమానాలు పోగొట్టుకుంటామా! మనకున్న దాంట్లోనే చేసుకుంటాం. అయినా మీకోసం కాకపోతే మా సంపాదన ఎవరికోసం. అందరం ఒకచోట వుంటే కలిగే ఆనందం.

విడిపోయి వుండటంలో వుండదుగదమ్మా?''

''చూడు మమ్మీ! ఈ కాలంలో కూడా ఇంకా సాంప్రదాయాలను పట్టుకుని వేలాడితే ఏం బాగుంటంది. మీ రోజులు వేరు, ఇప్పటి రోజులు వేరు. కాలంతోపాటు మనం కూడా మారాల్సిందే! ఏదో పండగంటే ఒకరోజో, రెండు రోజులో సెలవు ఇస్తారు కాని పది, పదిహేను రోజులంటే కష్టం గదా! ఆ రెండురోజులు ప్రయాణానికే సరిపోతుంది. అదీగాక నెలరోజుల ముందు చేసుకుంటే కాని రిజర్వేషన్ కూడా దొరకదు. అన్ని కష్టాలుపడి మేం వచ్చి చేసేదేం వుంది. వచ్చే సంవత్సరం ఎక్కువ సెలవులు దొరికితే అప్పుడు రావటానికి ప్రయత్నిస్తాంలే. ఈలోగా వీలు చేసుకుని డాడీ, నువ్వు రండి!''

''అలాగేనమ్మా! తల్లిదండ్రుల దగ్గరికి రావటానికి కూడా చార్జీలు దండగవుతాయని, సెలవులు దొరకవని కుంటిసాకులు చెప్పి తప్పించుకునే నీ తెలివిని అభినందించకుండా వుండలేకపోతున్నాను. ఆప్యాయతలని డబ్బుతో తూకం వేస్తున్న నన్ను చూసి గర్వపడుతున్నాను. పండగ ఒక్కరోజున్నా మీరు సంతోషంగా గడిపే ప్రయత్నం చేయండి'' అంది బాధగా.

''బిల్లుపెరిగిపోతుంది. డాడీని అడిగానని చెప్పు. వుంటాను మమ్మీ!! అని ఫోన్ డిస్‌కనెక్ట్ చేసింది.

''ఏమంది వసూ! మనమ్మాయి. పండక్కి వస్తానని చెప్పిందా!'' అన్నాడు ప్రదీప్.

''అది బంధాల్ని డబ్బులు తూకం వేసి మాట్లాడుతుంది. పండగంటే దాని దృష్టిలో దండగంట. అనవసరపు ఖర్చు ఎందుకు. ఎక్కడి వాళ్ళు అక్కడ వుంటేనే బాగుగా వుంటుందని సలహాలిస్తుందండి!'' అంది.

''నేను చెపితే వినిపించుకున్నావా! దాన్నని ప్రయోజనం ఏంవుంది. ప్రస్తుతం ప్రపంచమే అలావుంది. ప్రతి ఒక్కరికి ఉదయం లేచిన దగ్గరనుండి పడుకోబోయే వరకు జీవితం పరుగుపందెలా మారిపోయింది. బెంగుళూరులోవుండే కూతురే రానని చెపితే, అమెరికాలో వుండే కొడుకుమాత్రం ఎలా వస్తాడు'' అన్నాడు.

''అదీ నిజమేనండి! అయినా ఎవరి కర్మకు ఎవరు బాధ్యులు. మన కర్మ ఇలావుంది ఎవర్ని అని ఏం ప్రయోజనం. ఇది ఇంకా రోజు కాకపోయినా రెండురోజులకైనా ఫోన్ చేసి ఎలా వున్నారని అడుగుతుంది. వాడయితే వారానికొకసారైనా ఫోన్ చేయడు. అదేమంటే బిజీ... బిజీ అంటాడు. వాడు ఫోన్ చేసి పదిరోజులపైగా అయింది. పోనీ మనమే చేద్దామంటే ఎప్పుడు స్విచ్ ఆఫ్ అనే వస్తుంది'' అంది.

## ప్రజా శ్రేయస్సుకై ఉద్యమించు

ఉద్యమం నీ బాటైతే
ప్రజాక్షేమం నీ బాధ్యత
భావ్యముకాదు ప్రత్యేకరాష్ట్రములకై
ప్రాణములను బలిపెట్టడం
ధర్మము కాదు ప్రభుత్వ ధనాన్ని ధ్వంసం చేసి
ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం
సబబుకాదు బంద్‌లతో జనజీవనము స్తంభింపజేసి
ప్రజలను ఇబ్బందులు పెట్టడం!
అవలక్షణము గదా! ప్రత్యేక తెలంగాణమునకై
ఆంధ్రులను అవమానపర్చడం
తప్పు కదా! దివంగత నేతల విగ్రహాలను
నిగ్రహము వీడి నాశమొనర్చడం!
ఉద్యమాలలో ఉద్రిక్తస్థితి కల్పించక
ఉత్కృష్ట భావాలతో సాగించాలి
బంగారు భవిష్యత్తు ఉద్యమాలలో బుగ్గైపోతే
బాధ్యులెవరు?
ఉద్యమాలలో మరణించినవారికి తిరిగి ఊపిరి
పోయగలరా?
ఉద్యమోన్మాద పూనకంతో ఊగిపోతున్న భూతం
ఎంతమంది బిడ్డల్ని పొట్టన పెట్టుకుంటుంది?
రాష్ట్రాల్ని ముక్కలు చేసి బ్రతుకుల్ని రక్తసిక్తం
గావించడం స్వార్థరాజకీయ రాక్షసత్వం
దుష్ట రాజకీయాలకై దురాకృతములతో
చేయకండి దేశప్రగతిని విధ్వంసం
శాంతి సౌభాగ్యాలకై ప్రతిఒక్కరూ
ఉద్యమించడమే సర్వజనీనం!

మల్లెమొగ్గల గోపాలరావు

''సరే వసు! 11 గంటలవుతుంది. ఇక పడుకుందాం. ఉదయమే ఎవరి పనులు వాళ్ళకి వుంటాయి కదా!'' అన్నాడు.

''రేపు సెలవే కదండి! ఆలస్యమైనా ఏం పర్లేదులే'' అంది.

''నిద్రలేకపోతే ఆరోగ్యం పాడవుతుంది. ఎంతసేపు అలా కూర్చుంటావు. పోనీ నువ్వే వాడికి ఫోన్ చెయ్యి. వాడేం చెపుతాడో వింటే కాస్త తృప్తిగా వుంటుంది''

వాసంతి మోహన్‌కి ఫోన్ చేసింది.

ఫోన్ రింగవుతుంటే అమ్మయ్య అనుకుంది.

అటునుండి మోహన్.

''హాయ్! మమ్మీ ఎలావున్నావు'' అన్నాడు.

''నేను బాగానే వున్నాను రా! అక్కడ నువ్వు, కోడలు, పిల్లలు ఎలా వున్నారు. అసలు నువ్వు ఫోన్ చేసి ఎన్నాళ్ళయింది. కనీసం రోజు కాకపోయినా రెండు రోజులకో, మూడు రోజులకో ఒకసారి ఫోన్ చేసి మాట్లాడొచ్చు గదా?'' అంది.

''వాట్ మమ్మీ! రోజు ఫోన్ చేసి మాట్లాడటానికి విషయాలేం వుంటాయి. అయినా ఇక్కడ మేం బిజీలో వుంటాం కదా? టైం దొరకదు. డాడీ ఎలా వున్నారు''

''బాగానే వున్నారు. మీరెలా వున్నారనే మా దిగులంతా!''

''ఏంటి మమ్మీ! మీ చాదస్తం. ఇలాంటివన్నీ మర్చిపోయి లైఫ్‌ని ఎంజాయ్ చేయండి''

''ఇక్కడ ఎవరున్నారురా 'ఎంజాయ్' చేయటానికి. మీరంతా ఎక్కడో దూరంగా వున్నారు. ఈ వయసులో కూతుళ్ళు, అల్లుళ్ళు, కొడుకులు, కోడళ్ళు దగ్గర వుండి. మనవళ్ళు, మనవరాళ్ళతో సరదాగా గడిపితేనే కదా సంతోషంగా వుండేది''

''మమ్మీ! నువ్వింకా పాతకాలం దానిలా మాట్లాడుతున్నావు. ఇది కంప్యూటర్ కాలం. కాలానికి తగ్గట్లు మనం మారాలి. ఇంతకీ ఏంటి విషయం? ఫోన్ చేశావు'' అన్నాడు.

''దీపావళి పండుగ వస్తుంది కదా! మీరొచ్చి కూడా

## ఉద్యమం ఉద్యమించిన వేళ...

మేం పిజీలు/ఈజీగా చేస్తాం
మరింత ఈజీగా
బస్సులు తగలెడతాం
మాకు గాంధీ ఆదర్శంకాదు
నెహ్రూ కాదు
ఇందిర అంతకన్నా కాదు
మాకు మేమే సాటి
అద్దాలు తగలెడతాం
ఆస్తులు తగలేస్తాం
స్టేషన్లు కాల్చేస్తాం
రైల్ రోకోలు చేస్తాం
ఆఫీసులకెళ్ళనీయం
మా కోరికే మాకు ముఖ్యం
నూతిలో పడతావో
గోతిలో పడతావో నీ ఇష్టం
మాకీ పరీక్షలు వద్దు
మాకు మీరిచ్చే
ఫ్రీ ఎడ్యుకేషన్లు వద్దు
నాన్న కష్టించి ఇచ్చిన డబ్బు
విలువ మాకు తెలీదనా
మాఉద్యమం గురించి
మీకసలు తెలీదు
మాకు ఉద్యమమే ముఖ్యం
మా వీపులమీద
లాఠీలు నాట్యం చేసినా సరే
మా నినాదాలే
మాకు ముఖ్యం
ప్రజల అవస్థలు మాకెందుకు?
ప్రభుత్వం ఆస్తులు సఫాచేస్తాం
మేం కోరుకునేది
మాకివ్వండి!

గుడిమెట్ల గోపాలకృష్ణ

## తెగేదాక లాగవద్దు!

చర్చల ద్వారా పరిష్కారం
చేయిదాటిపోయింది
సర్దుబాటు జరగని
విషమ పరిస్థితి ఏర్పడింది
సమస్యను నాన్చినాన్చి
మోపెడు చేశారు
సంఘర్షణ వాతావరణం
కల్పించారు.
తెలుగు భాష
తెలుగు ప్రజల్ని
ఒక్కటిగా చేసింది
సామాజిక ఆర్థికాచేతన కోసం
విడిపోవాల్సి వచ్చింది.
బ్రతుకు పోరాటం
ఆత్మగౌరవం ఆరాటం
మొదలయ్యింది
తెగేదాక లాగవద్దు మిత్రులారా!
తేడాలొచ్చి కలిసి మెలిసి
ఉండటం అసాధ్యం! క్షతగాత్రులారా!!

**ఎస్.ఎస్.రెడ్డి**

సంవత్సరంపైన అయింది. పండక్కి వస్తే అందరం సరదాగా గడపవచ్చని. మాకు మిమ్మల్ని చూడాలని వుంది''

''ఇంకా ఈ పండగలేమిటి మమ్మీ! ఏదో చిన్నప్పుడంటే సరదాగా చేసుకున్నాం. అయినా ఇదేమన్నా అనకాపల్లి అనుకున్నావా! నువ్వు రమ్మన్నప్పుడల్లా రావటానికి. ఇక్కడ నాకు, నీ కోడలికి ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువగా వుంది. మేం వీలుచూసుకుని రావటా నికి ప్రయత్నిస్తాం. ఈ విషయం డాడీకి చెప్పు!'' అని ఫోన్ పెట్టేశాడు.

''ఏవంటున్నాడు పుత్రరత్నం. రావటానికి వీలుకుదరదన్నాడా!'' అన్నాడు.

''అవునండి! వాడికి, కోడలికి ఆఫీసులో పని ఎక్కువగా వుందట. తర్వాత ఎప్పుడన్నా వీలు చేసుకుని వస్తారుట'' అంది.

''ఎందుకు బాధపడతావు. ఇది ఒక్క మన కుటుంబ సమస్య కాదు. దేశంలో నూటికి 90 కుటుంబాల్లో ఇదే పరిస్థితి వుంది. ఇది చేజేతులా మనం చేసుకున్నదే. మనమే మన పిల్లల్ని అలా తయారుచేశాం.

పిల్లవాడు పుట్టిన దగ్గర్నుండి వాడుపెరిగి పెద్దయి ఉద్యోగస్తుడయ్యే వరకు వాడికంటూ ఒక ఆలోచన లేకుండా చేస్తున్నాం. వాడు ఏం తినాలో, ఏం తాగాలో, ఏం చదవాలో, ఏం చదవకూడదో అని నిర్ణయాలు మనమే తీసుకుంటూ వాళ్ళని మనం కీ ఇస్తే తిరిగే బొమ్మల్లా, స్విచ్ వేస్తే తిరిగే యంత్రాల్లా తయారు చేస్తున్నాం. బంధాలు, అనుబంధాలకి దూరం చేశాం. ఎంతసేపు వాడికి వచ్చే ర్యాంక్‌లమీద, విదేశాలలో వాడు సంపాదించే డాలర్లమీద దృష్టిపెట్టాం తప్ప మన భవిష్యత్తుమీద దృష్టిని పెట్టలేకపోయాం. అందుకే ఇపుడు బాధపడి ప్రయోజనం లేదు. ఆలోచనలు మాని పడుకో! ఏది జరగాలని వుంటే అలా జరుగుతుంది'' అన్నాడు.

❖ ❖ ❖

ఉదయం తొమ్మిది గంటలవుతుండగా ప్రదీప్ స్నేహితుడు రామానందం వచ్చాడు.

''రా! రా! రామూ! ఏంటి విశేషాలు. ఊరక రారు మహాత్ములు'' అన్నాడు.

''చాల్లేరా నీ హాస్యం. వాకింగ్ చేసి ఫ్లాట్‌కెళుతూ నువ్వు లేచావో, లేదో అని చూడటానికొచ్చాను. అదేంట్రా కళ్ళు అలా ఎర్రగా వున్నాయి. రాత్రి 'నైట్ డ్యూటీ' చేశావా!'' అన్నాడు కన్నుగీటి చిలిపిగా.

''ఆపరా నీ చలోక్తులు. నీకెప్పుడు ఆ 'యావ' కాబట్టి అందరూ అలాగే అనుకుంటావు. అయినా నీలాంటి అదృష్టవంతులు నూటికో, కోటికో ఒకరుంటారు'' అన్నాడు.

''ఏమయిందిరా? ఈరోజు కొత్తగా మాట్లాడుతున్నావు. ఏదో బాధపడుతున్నట్లు కనిపిస్తున్నావు'' అన్నాడు.

''నేను పడే బాధ ఒకళ్ళతో చెప్పుకుంటే తీరిపోయేది కాదురా!'' అన్నాడు.

''పొరబడుతున్నావురా! సంతోషం వచ్చినపుడు చెప్పకపోయినా ఫరవాలేదు. కాని బాధకలిగినప్పుడు మాత్రం నలుగురితో పంచుకున్నప్పుడే ఉపశమనం కలుగుతుంది. అంతేకాదు బరువు తగ్గినట్లు కూడా అవుతుంది. నీకు ఇష్టమై చెప్పాలనుకుంటేనే చెప్పు!'' అన్నాడు.

''ఏమీలేదురా! అందరి ఇళ్ళల్లో సమస్య మా ఇంటిదాకా వచ్చింది. దీపావళి వస్తుంది కదా! కూతురు, అల్లుడు, కొడుకు, కోడలు, మనవళ్ళు, మనవరాళ్ళతో సరదాగా గడపాలని అనుకున్నాం. రాత్రి వాళ్ళకి ఫోన్ చేశాం. వాళ్ళు మా సరదాని ఒక చాదస్తంగా, పండగంటే దండగ ఖర్చు అన్నట్లు తీసేశారు. బిజీలు వున్నామని, రావటానికి వీలుపడదని ఖచ్చితంగా చెప్పారు''

''ఓస్ ఇంతేనా! నేనింకా ఏమిటో అనుకున్నాను. అయినా ఇంత చిన్నవిషయానికే అంతగా బాధపడాలా!'' అన్నాడు.

''ఇది నీకు చిన్న విషయంగా కనిపిస్తుందా! అవునులే కొడుకులు, కోడళ్ళు కళ్ళెదురుగా వున్నవాడికి మాలాంటి వాళ్ళ బాధ ఎలా అర్థమవుతుందిలే! ఏదైనా సుఖపడ టానికి కూడా 'యోగం' వుండాలి''

''నిజమేరా! బాధలో చెప్పినా 'నిజం' చెప్పావు. కంటికెదురుగా కనిపించేది కూడా ఒక్కొక్కసారి అబద్ధం కావొచ్చు. కనిపించనిది నిజం కూడా కావొచ్చు. నువ్వు సుఖంగా వుంటున్నావని నేననుకోవచ్చు. నేను సుఖపడు తున్నానని నువ్వు అనుకోవచ్చు. ఈ ప్రపంచంలో ప్రతి మనిషి ఒకటే అనుకుంటాడు నేను తప్ప అందరూ సుఖంగా వుంటున్నారని, డబ్బున్నవాడు అదిలేనివాడు సుఖపడ్తున్నాడని అనుకుంటాడు. లేనివాడు డబ్బున్న వాడు సుఖపడుతున్నాడనుకుంటాడు. పదవి లేనివాడు పదవిలో వున్నవాడు సుఖపడ్తున్నాడనుకుంటే, పదవిలో వున్నవాడు ఈ పదవిలేకపోతే ఇన్ని తలనొప్పులు వుండ వుగా అనుకుంటాడు. ఎవడిది వాడికి సహజంగానే కని పిస్తుంది.

అన్నట్లు నీకు చెప్పటం మరిచిపోయాను. సాయం త్రం 5 గంటలకి మన కాన్ఫరెన్స్ హాలులో మీటింగ్ వుంది. మన సెక్రటరీ గోవిందరావుగారు అందరికీ చెప్ప మన్నాడు'' అన్నాడు.

''అలాగే తప్పకుండా వస్తాను!'' అన్నాడు.

''అన్నయ్య గారు! కాఫీ తీసుకోండి!'' అంది వాసంతి.

కాఫీ కప్పు తీసుకుని ''ఏమిటో ఎప్పుడొచ్చినా చెల్లాయ్ కాఫీ ఇవ్వక మానదు'' అన్నాడు.

''అది ఇచ్చేదాకా నువ్వెళ్ళవు గదా!'' అన్నాడు ప్రదీప్ నవ్వుతూ.

''చెల్లెమ్మా! వీడిలా నవ్వుతూ వుండాలి గాని నా మకాం పూర్తిగా ఇక్కడే పెట్టేస్తాను''

''అంతపని చేయకురా! నీకు గంటకోసారి కాఫీ పెట్టివ్వలేక నీ చెల్లెలు, దినుసుల తేలేక నేను బలయి పోతాం'' అన్నాడు.

''చాల్లెద్దురు! మీ వేళాకోళం'' అంది.

''వేళాకోళం కాదు. సీరియస్‌గానే చెపుతున్నాను. కిలో పంచదార నలభై అయిందిగా''

''అలా లెఖ్ఖలు వేసుకుంటే మనం బతకలేంగాని, మీటింగ్‌కి చెల్లాయ్‌ని కూడా తీసుకురా!'' అని వెళ్ళాడు.

❖ ❖ ❖

## నానీలు

**లే**గదాత్రి
ఆకలి తీర్చగ
పాలు కుడిమింది
పాడిమేఘిని

చీకట్లో
వెలుగుకు వెంపర్లాట
వెలుగులో
చీకటి బాట

కోరికలు
గుర్రాలు
కోకలు
వాటి కళ్ళాలు

బడీ
హోంవర్కుల
మధ్య బంతాట
బాల్యం

కుషీ అయినా
కుళ్ళు అయినా
ఏడుపే
కళ్ళకి

మనసు మొగ్గ
విరిసే దాక
నీ నా మధ్య
నిశ్శబ్ద యుద్ధం

ఎస్.రఘువీర్ ప్రతాప్

సాయంత్రం 5 గంటలు దాటి పది నిమిషాలయింది. వాసంతి, ప్రదీప్‌లు కాన్ఫరెన్స్ హాలులోకి వచ్చారు. అప్పటికే కొంతమంది కుర్చీలలో కూర్చొని లోకాభిరామాయణం మాట్లాడుకుంటున్నారు. ఆడవాళ్ళు రోజురోజుకి పెరుగుతున్న బంగారం గురించి, పట్టుచీరల గురించి మాట్లాడుకుంటుంటే, మగవాళ్ళు పెరుగుతున్న నిత్యావసర ధరలగురించి, పట్టించుకోని పాలకుల గురించి మాట్లాడుకుంటున్నారు. చిన్నపిల్లలు ఆటల్లో బిజీగా వున్నారు.

రామానందం ప్రదీప్‌ని చూసి- ''రా రా! ఏమిటాలస్యం'' అన్నాడు.

''ఏంలేదురా! మీ చెల్లాయ్ రెడీ అయ్యేసరికి ఈ టైం అయింది. అవును. కార్యక్రమాన్ని నిర్వహించే గోవింద రావు గారేంటి కనిపించడంలేదు''

''వస్తారు. ఆయనకెన్ని పనులు. అన్నీ చూసుకుని రావాలి కదా! చెల్లాయ్! అదిగో ఆడవాళ్ళంతా అక్కడ గుంపుగా చేరి ఏవో ముఖ్య విషయాల గురించి చర్చించుకుంటున్నారు అటు వెళ్ళు'' అన్నాడు.

''చూద్దాం రా! వాటిల్లో పనికొచ్చే విషయాలేం వుండవు కాని. ఇంత షడెన్‌గా ఈ మీటింగ్ ఎందుకు పెట్టారు మన గోవిందరావు గారు!''

''ఏడిసినట్లుంది! నాకు తెలిస్తేకదా! నీకు చెప్పటానికి. మార్నింగ్ వాక్‌లో కలసినప్పుడు చెప్పాడు. ఎప్పుడు మీటిం పెట్టినా షడెన్‌గానే చెపుతాడు. ముందే తెలిస్తే 'లీక్' చేస్తామని భయపడి చస్తాడో ఏమిటో ముసలి పీనుగ''

''ఆమాటలెందుకు లేరా! ముందు ముందు మనం ఆ కేటిరికీ వస్తాం కదా! అపుడు మన గురించిలాగే మాట్లాడతారని గుర్తుంచుకో!''

''కాదననురా! కాని సెక్రటరీ ఫోజు కొడుతూ ఎంత 'హెరాస్' చేస్తాడో తెలుసుగదా!''

''పాపం ఒక్కడు ఏం చేస్తాడురా మరి. పైగా ప్రతివాడునేనయితేనా అని కబుర్లు చెప్పే వాళ్ళేకాని కించిత్ సాయం చేసేవాడు ఒక్కడన్నా వున్నాడా! ప్రతివాడు ఆ పని, ఈపని అంటూ తప్పించుకు తిరగడం తప్ప''

''తనదాకా వస్తేకాని ఆ కష్టం యొక్క విలువ తెలిసిరాదు. ప్రతివాడు తిండికి తిమ్మరాజు పనికిపోత రాజు టైపులో బాధ్యతలను విస్మరిస్తుండబట్టే ఈ దేశం ఇలా తగలడింది. ఎవడో వస్తాడు ఏదో చేస్తాడు. దేశం బాగు పడుతుంది. సుఖపడిపోతాం అనుకుంటూ వుంటాడు కాని. అసలు జరిగే అన్యాయాలను ప్రతిఘటించడానికి

## ఆమె

ఆమె ప్రతిబాధకు మందై నిలిచింది
ఆలోచనల ప్రతిరూపమై ప్రభవించింది
ఆమె నేడు గుండెలపై మోయబడే
కొండై బరువైంది
కనురెప్పలు మోసే చీకటయ్యింది
కడుపు కట్టుకుని పెంచుకున్న
నమ్మకాన్ని వ్యవస్థమీద
ఎదురెదురుగా నిలిచే ప్రశ్నల్లో
ప్రేమ సంబంధాన్ని
తాకట్టు పెట్టి
నిరాశను రగిల్చిన నిట్టూర్పు
ఆజ్యంపోసే చూపుల్లో నేడు
ఆప్యాయతను వెతుకుతున్నది
కాలం కదులుతూ ఉంటే
చూపుల కాంతి చిన్నబోతుంది
ఆమె ఆశ నీరవుతున్నది
ఆమె భవిత ప్రశ్నవుతున్నది
మమతానురాగాల అమృతమూర్తి
ప్రపంచీకరణ ఓల్డ్ ఏజ్ హౌసుల్లో
మౌన రోధనవుతున్నది
గోడలను దాటని అమ్మ ఆవేదన
పేగుబంధాన్ని తెగిన దారాలను చేసింది
ప్రేమ సంబంధాలన్నీ
తోడును విడిచేస్తే
అవిటిదైన ప్రేమ
సహనమూర్తిని పరీక్షిస్తున్నది
భూదేవంత ఓర్పు నిజమేనా, అని.

సిరిసిల్లా గఫూర్ శిక్షక్

ఎవడూ ముందుకురాడు.

మనకెందుకులే... మనం బాగానే వున్నాం కదా అనే స్వార్ధంతో ముందుకు వెళతాడుకాని ఒక్కక్షణం ఆగి జరుగుతున్నదేమిటో ఆలోచించడు. ఆపదలో వున్న వాడిని ఆదుకునే ప్రయత్నం చేయడు. కారణం జీవితం యాంత్రికంగా మారటమే. క్షణక్షణం డబ్బుకోసం పడే ఆరాటం, బంధాలను పెంచుకోలేకపోతున్నాడు.

ప్రియమైన నా అపార్ట్‌మెంట్ సోదర, సోదరీమణులారా, చిరంజీవులారా...

పెద్దలకు నమస్సులు, పిన్నలకు ఆశీస్సులు.

ఈ అపార్ట్‌మెంట్‌లో 160 కుటుంబాలు దాకా వున్నాయి. సాధారణంగా కుటుంబం అన్నాక ఏవో కొన్ని సమస్యలు వస్తుంటాయి, పోతుంటాయి. మనం రెండు నెలలకో, మూడు నెలలకో ఇలా సమావేశం అవుతూ... అపార్ట్‌మెంట్‌లో కలిగే అసౌకర్యాల గురించి చర్చించి వాటిని పరిష్కరించుకుంటున్నాం.

ప్రతి సంవత్సరం మనకి కొన్ని పండగలు వస్తుంటాయి. వినాయక చవితి నుండి దీపావళి వరకు. ఈ పండగలన్ని కూడా మన చిన్నతనంలో మన అమ్మానాన్నలు, తాతయ్య, బామ్మ, అమ్మమ్మలు సాంప్రదాయ బద్ధంగా, ఆచార వ్యవహారాలలో నిర్వహించేవారు. అప్పట్లో ఉమ్మడి కుటుంబాలల్లో అభిమానం, ఆప్యాయత, మమత, అనురాగం అని బంధాలుండేవి.

అన్నదమ్ములు, వాళ్ళ పిల్లలు, పిల్లల పిల్లలతో ఇల్లంతా కోలాహలంగా, 'ఆనంద నిలయాలుగా వుండేవి. రాను రాను మనుషులలో స్వార్ధం పెరిగి బంధాల బాటలోడబ్బు వచ్చి చేరటంతో మనుషుల మధ్య అభిప్రాయ బేధాలు చోటుచేసుకున్నాయి. ఫలితం అన్నదమ్ముల మధ్య, తండ్రి కొడుకుల మధ్య చిచ్చురగిలి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. రాకపోకలు తగ్గిపోయాయి.

చివరికి మనం మన పెద్దవాళ్ళని పిల్లలకి పరిచయం చేయాల్సిన దుస్థితి స్వయంగా మనమే తెచ్చుకున్నాం. గతంలో ఎక్కడా వృద్ధాశరణాలయాలుండేవి కావు. వాటి గురించి కూడా మనలో చాలా మందికి తెలియదు. కాని ఈనాడు సందుకొక ఆశ్రమాలు వెలిశాయి. మనలో చాలా మంది ఇంగ్లీషుపై మోజుతో తెలుగు భాషకి అన్యాయం చేస్తున్నాం. విదేశీ మోజుతో స్వదేశాన్ని మరిచి దేశంకాని దేశం పంపిస్తున్నాం.

వాళ్ళు దూరంగా వున్నారని, పండగలకి, శుభకార్యాలకి రావటం లేదని బాధపడుతున్నాం. ఇది ఏ ఒక్కరి సమస్య కాదు. అందరిది. అందుకే ఈ సమస్యకి నేనొక పరిష్కారం కనుగొన్నాను. అదే ఈరోజు సమావేశం ప్రత్యేకత.

సంవత్సరంలో వచ్చే సంక్రాంతి, శ్రీరామనవమి, దసరా, దీపావళి వంటి పండుగలను మన మందరం కలసి చేసుకుందాం. పెద్దలలో, పిల్లలలో మమేకమై సరదాగా, ఆనందంగా జరుపుకుందాం. దీనికి మీరెంత మంది సహకరిస్తారో తెలియచేయండి. అంతేకాదు మొదటిసారిగా మనం జరుపుకోబోయే 'దీపావళి' పండుగను ఎలా జరుపుకుంటే బాగుంటుందో మీ అభిప్రాయాలను తెలపండి.

ఇది అందరం జరుపుకునే సంబరం కాబట్టి కొత్త బట్టల దగ్గర నుండి బాణాసంచా వరకు అందరం కలిసే షాపింగ్ చేద్దాం. ఆడవాళ్ళంతా ఒకేరకం చీరలు, మగ వాళ్ళు, పిల్లలు ఒకేరకం డ్రెస్‌లు కొందాం. మనలో ఐకమత్యం వుందని నిరూపిద్దాం'' అన్నాడు.

అందరూ తమ అంగీకారం తెలుపుతూ ఒక్కసారిగా హర్షధ్వానాలు చేశారు. ప్రదీప్, వాసంతిలు మొటిసారిగా గోవిందరావుని మనస్ఫూర్తిగా అభినందించారు. దీపావళి పండుగ ఆ అపార్ట్‌మెంట్‌లలోని అందరి హృదయాలలో మతాబుల్లాంటి వెలుగు పూయించింది. వారి మొహాలలో చిచ్చుబుడ్డ కాంతులు వెదజల్లుతున్నాయి. ■

## కాదేదీ నిరసనకనర్హం!

నాడు
నిరసన వ్యక్తీకరణకు ఒకటే మార్గం
సత్యాగ్రహం
నేడు
శవయాత్రలు, దిష్టిబొమ్మ దహనాలు
అర్ధనగ్న ప్రదర్శనలు, ఆటవిడుపు గెంతులు
రహదార్లపై వంటలు, వడ్డనలు
గోళీలాటలు, గుడుగుడుగుంజాలు
మగ్గంపై నేతలు, నెత్తిన బోనాలు
ఎన్నో, ఎన్నెన్నో
అన్నీ
అ-సత్యాగ్రహాలే

బాలా త్రిపురసుందరి